విజయదశమి శుభాకాంక్షలు

దైవసన్నిధిలోనే మానసిక ప్రశాంతత


పూజ చేస్తున్న సుధాకర్‌రావు దంపతులు

కొడకండ్ల: దైవసన్నిధిలోనే మానసిక ప్రశాంతత చేకూరుతుందని, ప్రతి ఒక్కరూ భక్తిభావాన్ని అలవర్చుకోవాలని మాజీ ఎమ్మెల్యే, ఆరోగ్యశ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమురుగొమ్ముల సుధాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని యోగ లింగేశ్వర సహిత రాజరాజేశ్వరీ ఆలయంలో నిర్వహిస్తున్న శరత్కాల మహోత్సవాలకు డాక్టర్ సుధాకర్‌రావు–విజయలక్ష్మి దంపతులు హాజరై అమ్మవారికి పూజ నిర్వహించారు. సర్పంచ్ మదుసూధన్, దేవస్థాన డైరెక్టర్ కుమార్‌గౌడ్, ఉపసర్పంచ్ రమేష్ పాల్గొన్నారు.

'కొమ్మూరి' దసరా శుభాకాంక్షలు


ప్రతాప్‌రెడ్డి

జనగామ: జిల్లాతో పాటు జనగామ నియోజకవర్గ ప్రజలకు డీసీసీ అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆదివారం ఒక ప్రకటనలో దసరా పండగ శుభాకాంక్షలు తెలిపారు. చెడుపై మంచి సాధించిన విజయానికి సంకేతంగా నిర్వహించుకునే విజయదశమి వేడుకను ఇంటిల్లిపాది ఆనందోత్సాహాలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. దసరా పండుగ అందరి జీవితాల్లో విజయాలు సమకూర్చాలని, చేపట్టిన ప్రతి కార్యం సఫలీకృతం కావాలని మనసారా కోరుకుంటున్నట్లు తెలిపారు.

కాంగ్రెస్‌కు ప్రజల్లో విశేష ఆదరణ


కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానిస్తున్న ఇందిర

స్టేషన్‌ఘన్‌పూర్: రాష్ట్రంలో, నియోజకవర్గంలో కాంగ్రెస్ పార్టీకి అన్ని వర్గాల ప్రజల్లో విశేష ఆదరణ ఉందని టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి, ఘన్‌పూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి సింగపురం ఇందిర అన్నారు. డివిజన్ కేంద్రంలో ఆదివారం సాయంత్రం ఏర్పాటు చేసిన కార్యక్రమంలో మండలంలోని కోమటిగూడేనికి చెందిన దాదాపు 100 మంది యువత బోయిని ఐలయ్య, బోయిని ప్రసాద్ ఆధ్వర్యంలో సింగపురం ఇందిర సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. సుభాష్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్‌రెడ్డి, చింత ఎల్లయ్య, శిరీష్‌రెడ్డి, వెంకటేశ్వర్‌రెడ్డి, అమరేందర్‌రెడ్డి, సింగపురం వెంకటయ్య, గుర్రం యాకయ్య, కోరుకొప్పుల మహేందర్, మార్క శ్రీనివాస్, మారపాక ఏలియా తదితరులు పాల్గొన్నారు. కాగా, తాటికొండలోని దుర్గామాత దేవాలయంలో నిర్వహిస్తున్న దేవీశరన్నవరాత్రి ఉత్సవాల్లో ఇందిర హాజరై అమ్మవారికి ప్రత్యేక పూజ చేపట్టారు.

గంగమ్మ ఒడికి గౌరమ్మ

అష్టలక్ష్ముల రూపాల్లో అతివలచే పూజలందుకున్న గౌరమ్మ (బతుకమ్మ) ఆదివారం గంగమ్మ ఒడికి చేరుకుంది. తెలంగాణ ఆడపడచులు అత్యంత భక్తిశ్రద్ధలతో తీరొక్కపూలతో పేర్చి ఆటపాలతో పూజించిన బతుకమ్మ పండుగ 'సద్దుల బతుకమ్మ'తో ఊరూవాడా పూలసింగిడిని తలపించింది. అందంగా అలంకరించిన బతుకమ్మలతో మహిళలు ఆలయాలు, గ్రామ కూడళ్లు, చెరువు గట్ల వద్దకు చేరుకొని బతుకమ్మల వద్ద ఆడిపాడారు. పోయిరా బతుకమ్మ పోయిరావమ్మా అంటూ పసుపు కుంమలతో గంగమ్మ ఒడికి చేర్చి వాయినాలు ఇచ్చిపుచ్చుకున్నారు.

– సాక్షి నెట్‌వర్క్


జనగామ: శ్రీనగర్ కాలనీలో..


జనగామ: బతుకమ్మ పేరుస్తున్న జెడ్పీటీసీ దీపిక


జనగామ: అమెరికా కొలంబస్‌లో.. పట్టణ మహిళలు


జఫర్‌గఢ్‌లో..


జనగామ: వేడుకల్లో కౌన్సిలర్ లక్ష్మి


జనగామ: జ్యోతినగర్ కాలనీ ఫేస్‌-2లో వేడుకల్లో మహిళలు


స్టేషన్‌ఘన్‌పూర్: బతుకమ్మ ఆడుతున్న సింగపురం ఇందిర


బతుకమ్మలతో సర్పంచ్ ఉమారాణి, మహిళలు


బచ్చన్నపేట: బతుకమ్మతో ఎంపీపీ నాగజ్యోతి


పాలకుర్తి: బతుకమ్మ ఆడుతున్న హనుమాండ్ల ఝాన్సీరెడ్డి


జనగామ: వాయినాలు ఇచ్చిపుచ్చుకుంటున్న మహిళలు


చిల్పూరు: మల్కాపూర్‌లో..


బతుకమ్మతో ఎమ్మెల్యే రాజయ్య


జనగామ: గణేష్‌స్ట్రీట్‌లో..


నర్మెటలో..


నర్మెట: బతుకమ్మలతో మహిళలు


రఘునాథపల్లి: భారీ బతుకమ్మతో సర్పంచ్ శివకుమార్ దంపతులు


జనగామ రూరల్: వేడుకల్లో ఎంపీపీ


బచ్చన్నపేట: అలింపూర్‌లో..


దేవరుప్పుల: చిన్నమడూరులో.. సర్పంచ్ పద్మ


రఘునాథపల్లిలో..


స్టేషన్‌ఘన్‌పూర్: శివునిపల్లిలో..


నర్మెట: వెల్దండలో..


పాలకుర్తి టౌన్: పెద్ద బతుకమ్మతో మహిళలు


లింగాలఘణపురంలో..


జఫర్‌గఢ్: బతుకమ్మ విగ్రహావిష్కరణ


కొడకండ్లలో..


జఫర్‌గఢ్‌లో..


రఘునాథపల్లి: ఇబ్రహీంపూర్‌లో..


బచ్చన్నపేటలో..


కొడకండ్ల: మాలకుంట్లలో..


బచ్చన్నపేట: బహుమతుల ప్రదానం చేస్తున్న వైఎస్సార్‌టీపీ నాయకులు

విశ్వరూప మహాసభను జయప్రదం చేయండి


కరపత్రాలు ఆవిష్కరిస్తున్న నాయకులు

స్టేషన్‌ఘన్‌పూర్: ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించాలని డిమాండ్ చేస్తూ చేపట్టనున్న మాదిగల విశ్వరూప మహాసభకు మాదిగలు, మాదిగ ఉపకులాలు అధిక సంఖ్యలో హాజరై జయప్రదం చేయాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు పైస రాజశేఖర్, జిల్లా ఇన్‌చార్జ్ మడిపల్లి శ్యాం కోరారు. డివిజన్‌కేంద్రంలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్‌పీ, అనుబంధ సంఘాల సమావేశాన్ని ఆదివారం నిర్వహించారు. ఈ సందర్భంగా మాదిగ విశ్వరూప మహాసభకు సంబంధించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఎస్‌పీ సీనియర్ నాయకుడు కొయ్యడ మల్లేష్, సోమశేఖర్, కుమార్, కిషోర్, రవీందర్, సుధాకర్, గాదె శ్రీధర్, చాడ ఏలియా, నాగరాజు, ఇసాక్, శేఖర్ పాల్గొన్నారు.



సంక్షిప్త సమాచారం

కడియం శ్రీహరికే దళిత సంఘాల మద్దతు

చిల్పూరు: అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్‌ఎస్ పార్టీ నుంచి ఎమ్మెల్యేగా పోటీ చేస్తున్న కడియం శ్రీహరికే నియోజకవర్గం దళిత సంఘాల మద్దతు ఉంటుందని సంఘం మండల నాయకుడు కనకం రమేష్ తెలిపారు. మండల కేంద్రంలోని చిల్పూరుగుట్ట వద్ద నియోజకవర్గ కోఆర్డినేటర్ గడ్డమీది వెంకటస్వామి అధ్యక్షతన నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు.

ఆర్థికసాయం

జనగామ రూరల్: చౌడారం గ్రామానికి చెందిన బీఆర్‌ఎస్ సీనియర్ కార్యకర్త కటిక పాపయ్య అనారోగ్యంతో మృతి చెందాడు. కాగా, ఆదివారం పార్టీ జిల్లా అధ్యక్షుడు పాగాల సంపత్‌రెడ్డి, ఎంపీపీ మేకలకళింగ రాజు బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10వేల ఆర్థికసాయం అందజేశారు. అలాగే పెద్దపహాడ్‌లో పోలోజురాములు మృతి చెందగా వారి కుటుంబానికి రూ.10 వేల ఆర్థిక సాయం అందజేశారు.

మిత్రుడి కుటుంబానికి..

కొడకండ్ల: తమతో కలిసి చదివి ఇటీవల మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి మండలకేంద్రానికి చెందిన ఉన్నత పాఠశాల 1991–92 బ్యాచ్ పదో తరగతి విద్యార్థులు ఆర్థికసాయం అందజేశారు. సూర్యాపేట జిల్లా తిర్మలగిరి మండలం మామిడాలకు చెందిన లగ్గల సుభాష్ చిన్నతనం నుంచే ఊపిరితిత్తుల వ్యాధితో బాధపడుతూ ఆపరేషన్ చేయించుకొని మందులతో జీవనం గడుపుతూ ఈ నెల 11న మృతి చెందాడు. మృతుడికి భార్య, ఇద్దరు కుమార్తెలుండగా చిన్న కుమార్తె జనగామలోని ప్రభుత్వ మెడికల్ కాలేజీలో చేరగా మిత్రుడి కుటుంబానికి తమవంతుగా రూ.77,500 విరాళాలు పోగుచేసి ఆదివారం అందజేశారు.

మేనిఫెస్టోలో కార్మిక, నిరుద్యోగులను విస్మరించిన బీఆర్‌ఎస్

జఫర్‌గఢ్: బీఆర్‌ఎస్ ప్రవేశపెట్టిన మేనిఫెస్టోలో కార్మిక, కర్షక, నిరుద్యోగులను పూర్తిగా విస్మరించారని సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యుడు సోమయ్య తెలిపారు. మండల కేంద్రంలో సుధాకర్ అధ్యక్షతన ఆదివారం నిర్వహించిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రజలను మోసం చేస్తున్న బీఆర్‌ఎస్, బీజేపీ పార్టీలకు తగిన బుద్ధిచెప్పాలని ఆయన కోరారు. భారతలక్ష్మి, కవిత, లక్ష్మణచారి పాల్గొన్నారు.

అన్నదానం

జనగామ రూరల్: కొన్నె మల్లయ్య, నరేష్ పుట్టిన రోజు సందర్భంగా ఆదివారం పట్టణంలోని రాజరాజేశ్వర వృద్ధాశ్రమంలో అమ్మ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆదివారం అన్నదానం నిర్వహించారు.

దుర్గామాతకు పూజలు


సోమేశ్వరాలయంలో..


చిల్పూరు: హోమంలో పాల్గొన్న భక్తులు

సాక్షి, నెట్‌వర్క్: జిల్లా వ్యాప్తంగా దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలు కొనసాగుతున్నాయి. పాలకుర్తి సోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయంలో ఉత్సవాల్లో భాగంగా 8వ రోజు ఆదివారం చండికా అమ్మవారు దుర్గాదేవి అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. పలు మండపాల వద్ద మహా అన్నదానం, హోమం, ప్రత్యేక పూజలు నిర్వహించారు.

నిర్భయంగా ఓటుహక్కును వినియోగించుకోవాలి

స్టేషన్‌ఘన్‌పూర్: ప్రజలంతా నిర్భయంగా శాంతియుత వాతావరణంలో తమ ఓటుహక్కును వినియోగించుకోవాలని స్టేషన్‌ఘన్‌పూర్ ఏసీపీ శ్రీనివాసరావు అన్నారు. రానున్న సాధారణ ఎన్నికల నేపథ్యంలో డివిజన్ కేంద్రంలో ఘన్‌పూర్ డివిజన్ పోలీసులు, బీఎస్‌ఎఫ్ పోలీసుల ఆధ్వర్యంలో ఆదివారం కవాతు నిర్వహించారు. స్థానిక రైల్వేస్టేషన్ నుంచి ఘన్‌పూర్ బస్టాండ్ వరకు పోలీసు బలగాలు కవాతు నిర్వహించారు.

స్ట్రాంగ్‌రూం పరిశీలన

పాలకుర్తి టౌన్: తెలంగాణ సాంఘిక సంక్షేమ బాలికల గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన స్ట్రాంగ్ రూంను ఏసీపీ రఘుచందర్ ఆదివారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో నియోజవర్గానికి సంబంధించిన ఈవీఎంలను స్ట్రాంగ్‌రూంలో భద్రపరచగా, స్ట్రాంగ్ రూం వద్ద పోలీసులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అందరు సమన్వయంతో బాధ్యతగా పని చేయాలని సూచించారు. ఎన్నికలు సజావుగా నిర్వహించేందుకు పాలకుర్తి నియోజకవర్గంకు వచ్చి బీఎస్‌ఎఫ్ జవాన్లకు ఎన్నికల ఏర్పాట్లపై ఏసీపీ సమావేశం నిర్వహించారు.

